# అవమానితుడు

పొట్లూరి వెంకటేశ్వరరావు

"ఇక ఈ ఇంట్లో ఒక్క నిమిషం కాదుగదా, ఒక్క క్షణంకూడ వుండలేను, వుండను" అన్నాడు భార్యచేత అవమానితుడైన ఒక అవమానితుడు.

'ఉండకపోతే నాకు పోయిందేమీ లేదు లెండి. నేనూ అన్నిటికీ తెగించే వున్నాను, పుట్టినింటికిపోయినా హాయిగా కాలుపైకాలు వేసుక కూర్చుంటే కాలం గడుస్తుంది, మీరు పెడితేనే నేను తినాలి అని సిద్ధాంతమేమీ లేదుగా, అని చేతులు త్రిప్పుతూ సమాధాన మిచ్చింది అవమానితుని భార్య.

అవమానితుడు అవమానింపబడ్డాడు!

అతను గత్యంతరం ఆలోచిస్తూండగా అతని భార్య మళ్లీ అంది ఎత్తిపొడుపుగా,

"ఊ! వెళ్ళరేం? వెళ్లండి. ఒక్క క్షణం కూడ వుండలేనంటిరిగా యీ యింట్లో. మీరా మాట అని అప్పుడే రెండు నిమిషాలయింది'

అవమానితుని గౌరవం దెబ్బతిన్నది. కోపం రెచ్చగొట్టబడింది. గబగబా పెట్టెలోపలి మనీపర్సు తీసుకొని గడపదాటాడు. భార్యనిట్టూర్చింది.

అవమానితుడు పోతున్నాడు రైలుస్టేషను వైపు. యిద్దరు పిల్లలు దెబ్బలాడుకుంటున్నారు. అతను యిదివరలో వాళ్లకు చదువు చెప్పాడు. అందుచేత వాళ్లనుపిలిచాడు. విషయం కనుక్కుందామని. ఏమిటి అబ్బాయిలూ ఎందుకు పోట్లాడుకుంటున్నారు అని ప్రశ్నించాడు వారిని,

మీ కోసమే పోట్లాడుకుంటున్నామండీ అన్నాడు యిద్దరి పిల్లల్లో ఒకడు.

నా కోసం పోట్లాట ఎందుకు? అన్నాడు అవమానితుడు ఆశ్చర్యంగా నోరు తెరచి.

'మీకు గాడిదకువున్న తెలివయినా లేదని వాడంటే నేను వుందానన్నానండీ అందుకని మాయిద్దరికీ పోట్లాట వచ్చింది' అని సమాధానం చెప్పాడు రెండవ పిల్లవాడు.

అవమానితుడు మళ్లీ అవమానింపబడ్డాడు.

వారికి ఎలా సర్ది చెప్పాలో అతనికి తోచలేదు ఏ పిల్లవాడివైపు వకాల్తాపుచ్చుకున్నా అతనికే చెరుపు. కనుక ఆశ్చర్యంతో తెరచిన నోరు మూయకుండానే బయలుదేరి పోతున్నాడు.

ప్రక్కన మురుగు కాలవలో స్థావర మేర్పరచుకున్న దోమలురెండు తెరచియున్న అవమానితుని నోట్లో ప్రవేశించి ఉక్కిరి బిక్కిరై చివరకు నాసికారంధ్రాల్లోంచి బయటపడ్డాయి. అవమానితునికి తుమ్ము వచ్చింది. తుమ్మాడు. రోడ్డుపైపోతున్న జనం త్రుళ్లిపడ్డారు. అతను స్టేషన్ కుపోయి రైలెక్కాడు.

అవమానితుడు రైలు దిగాడు. ఒక వూళ్లో తానెరిగిన ఒక గృహస్థుని యింటికి దారితీశాడు. గృహస్థు అతణ్ని బాగానే సత్కరించాడు.

భోజనాలయ్యాయి షడ్రసోపేతంగా. మధ్యాహ్నంకూడ అయింది.

గృహస్థు అడిగాడు అవమానితుణ్ని మర్యాదగా.

కాఫీగాని లైంజ్యూస్ గాని తెప్పించమంటారా?

వద్దండీ.

సిగరెట్టు కావాలా?

అక్కరలేదండీ.

సిగ్గులేక అడుగుతారా?

అడిగానండీ

గృహస్థుకు విసుగెత్తింది. అవమానితుడాతని దృష్టిలో చులకనయ్యాడు. అవమానితుడొక నవనాగరికత తెలియని సనాతనుడని ఆతను అభిప్రాయ పడ్డాడు.

"పోనీ మాయింట్లో ఆకులున్నాయి. విస్తళ్లు కుట్టిపెడతారా?" అన్నాడు గృహస్థు విసుగెత్తిన కంఠధ్వనితో.

అవమానితుడు మళ్లా మళ్లా అవమానింపబడ్డాడు! పైపంచ ఝాడించి భుజాన వేసుకుని వెనుదిరిగి చూడకుండా వెళ్ళి పోయాడు.

అవమానితుడు దగ్గరలోవున్న ఒకగ్రామం చేరుకున్నాడు. వివిధదేశాల నీరు త్రాగటంవల్ల అతనికి జలుబు చేసింది. ఒకగ్రామస్థుడ్ని ప్రశ్నించాడతను.

'యీవూళ్లో డాక్టరుగారి యిల్లెక్కడబాబూ'

'ఇక్కడ డాక్టరులెవరూ లేరండీ' అని చెప్పాడు గ్రామస్థుడు.

'మరి ఎవరికన్నా ప్రమాదకరమైన జబ్బుచేస్తే ఏంచేస్తారు మరి?' అడిగాడవమానితుడు.

'అల్లాంటివాడూ సహజమయిన చావు చస్తా'డన్నాడు గ్రామస్థుడు.

తానుకూడ సహజమైన చావు చద్దామనే సదుద్దేశ్యంతో అక్కడే వుండిపోయాడు అవమానితుడు

కొన్నాళ్లు గడచిపోయింది—

ఒకరోజున అవమానితుడు చెరువులో స్నానం చేస్తున్నాడు. పోలీసులతో సహా వస్తున్న తన భార్యనుచూసి విస్తుబోయాడు

'అడుగో! ఆస్నానం చేస్తున్న మనిషే పిచ్చి ఎత్తిన నాభర్త' అందతనిభార్య పోలీసులతో. అవమానితుడ్ని రెక్కలు వెనక్కు విరిచికట్టి యింటికి తీసుకుపోయారు పోలీసులు.

సంసారం చక్కబడ్డదని ఆతనిభార్య ఆనందించింది. కాని –

అవమానితుడు శాశ్వతంగా అవమానింపబడ్డాడు!


దేవాలయ

పరిశుభ్రతకు



శుభ్రతకు దైవత్వమునకు దగ్గర సంబంధము కలదు. ఆధారనియమాలతో శుభ్రంగా స్నానంచేయుటకు మనం పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను అనిటాయిలెట్సుకు— వలెనే గోద్రెజ్ చందనసబ్బులోగూడ స్వచ్ఛమైన, మేలయిన మూలికా తైలములు, ఎసెన్సులు వాడబడినవి— ఏవిధమగుజంతుక్రొవ్వు కలియలేదు— గోద్రెజ్ చందనసబ్బు స్వచ్ఛమైన మైసూరు చందన తైలంతో తయారు చేయబడినది— అది హాయిని గొల్పు, చల్లని సువాసనగల నురుగును పుట్టించును— ఈమూలికా తైలములనురుగు రోమకూపములను శుభ్రపర్చి చర్మమును నునుపుగా చేయును— చల్లదనం చేకూర్చును— గోద్రెజ్ వెజిటబుల్ చందనసబ్బు కంటె స్నానములకు మంచిది వేరేకలదాయని మనలో ప్రశ్నించుకొని, నిష్పక్షపాతంగా సమాధానం చెప్పవచ్చును— ఎందుకనగా, శరీరమే దేవునియొక్క ఆలయము—

Godrej Sandal

గోద్రెజ్ శాండల్

చావి బ్రాండ్ (చందన)

టాయిలెట్ (ముస్తాబు) సబ్బులు

ఇతర చందన సబ్బులకంటె ఎక్కువగను మేలు, గను యుండి తక్కువ ధరకు దొరుకు సబ్బు

గోద్రెజ్ సోప్స్ లిడ్ 164, బ్రాడ్వే మద్రాసు. కొచ్చిన్. 36, కల్పాతి. 1239 అబిద్ రోడ్డు హైద్రాబాదు సేల్సు డిపార్టుమెంటు, జాకబ్ సర్కిల్ బొంబాయి.